60th Year of Publication వజ్రోత్సవ సంవత్సరం

# జమీన్‌రైతు

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి: 60 సంచిక: 16
14-4-1989
నెల్లూరు
శుక్రవారం
10 పేజీలు రూ 1.50

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు
మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

## పిసిసిలో మార్పు లేనట్లే!

(హైదరాబాదు వృత్తాంతం)

పి సి సి అధ్యక్షుని మార్పువిషయంలో రాష్ట్ర కాంగ్రెస్‌లోని ఒక వర్గం చేసిన ప్రయత్నం ఫలించలేదు. కేంద్రమంత్రులు శ్రీ జలగం వెంగళరావు, శ్రీ శివశంకర్ లతో సహా పలువురు నాయకులు జనార్ధన రెడ్డి తొలగింపుకు గట్టి కృషి చేశారు. పిసిసి కార్యవర్గం ప్రకటించిన నాటినుంచి ఈ ప్రయత్నం ప్రారంభమైంది. జనార్ధన రెడ్డి పిసిసి అధ్యక్షుడైనప్పుడే ఆయన నియామకంపట్ల అసంతృప్తి చెలరేగినప్పటికీ, రాజీవ్‌గాంధీ నిర్ణయాన్ని ధిక్కరించే సాహసంలేక అందరూ సమయం కోసం ఎదురుచూశారు. పిసిసి కార్యవర్గం ఎయిర్‌బస్ రూపంలో ప్రకటితమవడంతో అసంతృప్తివాదులకు అవకాశం లభించింది.

వీరి ప్రయత్నాలకు తగినట్లే శీలా దీక్షిత్, కె.ఎన్.సింగ్‌వంటినాయకులు కార్యవర్గంపట్ల వ్యతిరేకత వ్యక్తంచేయడంతో అసమ్మతీయులు బహిరంగంగా బయటపడడానికి సాహసించారు. దాదాపు రెండు నెలలపాటు ఢిల్లీలో తమ వాదాంను విస్తృతంగా వినిపించారు. ఢిల్లీ నాయకులు వీరి వాదనలకు చెవి అప్పగించడంతో, మార్పు తథ్యమనే ఊహ ప్రబలింది. పత్రికలు పోటీలుపడి మార్పుకు ముహూర్తాలు నిర్ణయించాయి. ఏ రాష్ట్ర నాయకుడు ఏ పని మీద ఢిల్లీకి వెళ్ళినా, పి సి సి విషయమై చర్చలకు కేంద్ర నాయకత్వం పిలుపు నిచ్చిందని ప్రచారంచేశాయి.

డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ఆనందవనాయి ట్రస్ట్ సమావేశం విషయమై ఢిల్లీకి వెళ్తే, కాబోయే పిసిసి అధ్యక్షుడు ఆయనే కావచ్చునని ఒక దినపత్రిక వ్రాసింది. రాజీవ్‌గాంధి ఎట్టకేలకు జనార్ధనరెడ్డి తొలగింపుకు సమ్మతించారని ఒక ఆంగ్లపత్రిక ప్రకటించింది. ఈవార్తలు రాష్ట్రకాంగ్రెస్ వర్గాలలో అయోమయం సృష్టించాయి. ఇదిట్లావుంటే రాజీవ్‌గాంధి జనార్ధనరెడ్డిని మార్చే ప్రశ్నలేదని ప్రకటించినట్లు వార్తలు వెలువడుతున్నాయి. వెంగళరావును క్రియాశీలకపాత్ర వహించమని చెప్పారని ఇంకొందరుచెప్తున్నారు. పిసిసిని యథాతథంగా కొనసాగించి, కేంద్ర నాయకులతో ఏర్పాటు చేసిన సమన్వయ సంఘాన్ని పునర్వ్యవస్థీకరించనున్నారని ఒక వదంతి.

మొత్తంమీద పిసిసి విషయంలో కేంద్ర నాయకత్వం ఒక స్పష్టమైన నిర్ణయానికి రాలేకపోతున్నది. అందర్నీ సందిగ్ధంలో పెడుతున్నది. ఢిల్లీలోని రాష్ట్ర కాంగ్రెస్ ఎమ్పీలు జనార్ధనరెడ్డిని తొలగించేవరకు విశ్రమించేది లేదని ప్రకటిస్తున్నారు; జనార్ధనరెడ్డి మాత్రం తనపదవికి ప్రమాదంలేదనే ధైర్యంతో కార్యక్రమాలు జరిపించేస్తున్నారు. ఈ పరిస్థితి ఎంతకాలం కొనసాగుతుందో ఎవరూ చెప్పలేకపోతున్నారు.

## ఐ.ఎ.ఎస్. అధికార్ల కలవరం!

తెలుగుదేశం నాయకులకు ఇటువంటి పేచీయేదీలేదు. సగంమంది మంత్రులు, మూడొంతులభాగం ఎమ్మెల్యేలు జిల్లాల పర్యటనలకుతరలివెళ్ళిపోవడంతో హైదరాబాదు తెలుగుదేశం శిబిరాలు నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. చంద్రబాబు నాయుడు సైతం జనచైతన్య యాత్రకోసం చిత్తూరువెళ్ళారు. వెంకటేశ్వరరావు తనతండ్రి మరణం కారణంగా కారంచేడులోనే వుంటున్నారు. ఎన్. టి. రామారావు అధికసమయం నాచారం స్టూడియోలోనే వెచ్చిస్తున్నారు. ఆయన అంత శ్రద్ధతీసుకున్నప్పటికీ విశ్వామిత్ర సెట్టింగులు అనుకున్నసమయానికి పూర్తికాలేదు. 10 తేది జరగవలసిన షూటింగు కార్యక్రమం వాయిదా పడిపోయింది. కొత్త ముహూర్తం ఇంకా నిర్ణయంకాలేదు.

అసెంబ్లీ రద్దు వంటి వదంతులు సైతం ఇప్పుడు వినిపించడంలేదు. అందువల్ల రాజకీయవాదులు, పాత్రికేయులకు చేతినిండా పనే కరువైపోయింది. ప్రధాన కార్యదర్శి శ్రీ నాయర్‌ను ముఖ్యమంత్రి అవమానించిన తీరుమాత్రమే ఇప్పుడు చర్చనీయాంశంగా వుంది. నాయర్ ఇంకా తన భవిష్యత్ కార్యక్రమంపై ఒక నిర్ణయం తీసుకున్నట్లు లేదు. టి.ఎన్. రామన్, రామకృష్ణంవలెనే ఆయన కూడా మౌనంగా నిష్క్రమించవలసి వచ్చేట్లుంది.

ఈ పరిణామంవల్ల ఐ ఏ ఎస్. అధికార్లు కలవరపడుతున్నారు. ఐ ఏ ఎస్ సర్వీసు లోని అధికారులు జీతభత్యాల కంటే ఆత్మాభిమానం, గౌరవం, ప్రతిష్ఠలకు అధిక విలువ నిస్తుంటారు. తెలుగుదేశం ప్రభుత్వంలో అవే కరువౌతున్నాయి.

ఇంకొకవైపు ఎన్.జి.ఓ.లు ప్రభుత్వంతో పోరుకుసమాయత్తమౌతున్నారు. ఎన్.టి. రామారావు అసెంబ్లీ సమావేశాల చివరిదశలో ప్రభుత్వోద్యోగులకు పలు రాయితీలు, సౌకర్యాలు ప్రకటించినప్పటికీ సమ్మెకాలంనాటి 53 రోజుల జీతం సమస్య ఎన్జీఓ నాయకులకు ప్రతిష్ఠా సమస్యగా


—తరువాత 8వ పేజీలో

హోటల్ సుధారా బోర్డింగ్ & లాడ్జింగ్

సరికొత్తగా తీర్చిదిద్దబడింది

- A/C మరియు A/C - లేని గదులు
- ఛానల్ సంగీతం
- ఎయిర్ కండిషన్డ్ నాన్-వెజ్ రెస్టారెంట్
- టిఫిన్ మరియు మీల్స్ (ఆంధ్రామీల్స్)
- ఎక్స్‌ప్రెస్ లాండ్రీ మరియు డ్రైక్లీనింగ్
- ట్రావెల్ కౌంటర్
- ఇంకా మరెన్నో మీ సౌకర్యంకోసం

టి.నగర్
బస్ టెర్మినస్ ఎదురుగా
మాంబళం
రైల్వేస్టేషన్ సమీపంలో




sudhara HOTEL

87, ఉస్మాన్ రోడ్, టి. నగర్, మద్రాసు 600 017 ☎ 445164

ఇకమీదట మద్రాసు నగరంలో మీ బస-
అవుతుందిక మరపురాని మధురస్మృతి

# హోటల్ నిర్మల-దక్షిణ్

ఉమ్మిడియారు షాపింగ్ సెంటర్
811, మౌంట్ రోడ్- మద్రాసు-600 002

రైల్వేస్టేషన్, విమానాశ్రయం, బస్టాండు, హాస్పిటల్స్, షాపింగ్ సెంటర్లు వగైరాలకు అతిచేరువలో- అత్యాధునిక వసతులతో-అంకితభావము కలిగిన సేవలతో ఆర్డినరి, ఎ.సి. డీలక్స్ రూములు - ప్రతిరూములో కలర్ టి.వి., టెలిఫోనిక్ షవర్సు, ఎలక్ట్రానిక్ టెలిఫోన్లు, మీ రుచుల సంతృప్తికి ఒక ప్రత్యేకమైన వెజిటేరియన్ రెస్టారెంట్

# అనంతలక్ష్మి ఏ.సి.

మీకు మద్రాసు నగరంలో ఆంధ్ర రుచుల పంటలు పండించిన
హోటల్ నిర్మల (వెజ్ మరియు నాన్ వెజ్) సహితం-

## శుభ ప్రారంభం 15-4-89' తేది సాయంత్రం 5 గంటలకు

హోటల్ ప్రారంభకులు : గౌ॥ శ్రీ ఆర్కాట్ యన్. వీరాస్వామి,
తమిళనాడు ఆహారశాఖామాత్యులు

అనంతలక్ష్మి ప్రారంభకులు : గౌ॥ డా॥ ఇ. రామకృష్ణన్
తమిళనాడు ఆది ద్రవిడార్ సంక్షేమ శాఖామాత్యులు

గౌ॥ శ్రీ ఆనం రామనారాయణరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రోడ్లు, భవనాల శాఖామాత్యులు
గౌ॥ శ్రీ కె. వేణు, ఎం,ఎల్.ఎ. (తమిళనాడు) ముఖ్య అతిథులుగా పాల్గొంటారు.
గౌ॥ శ్రీ యం. ఎ. లతీఫ్, ఎం.ఎల్.ఎ. (తమిళనాడు)
కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారు.

## మీ ఆదర, అభిమానాలే మాకు శ్రీరామరక్ష

పి. ఈశ్వరరెడ్డి
ఛైర్మన్

పి. వేణుగోపాలరెడ్డి: M.Sc;
మేనేజింగ్ డైరెక్టర్

పి. శారదారెడ్డి, B.A.
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

డబ్ల్యు. ఎల్. మారియన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
మౌంట్ రోడ్, మద్రాసు - 2.

Edited, Printed & Publishedby N. Dolendra Prasad at the Zamin Ryot Press, - Nellore 524 001